శారద చలపతిని కౌగిలించుకుంది. ఇంతలో శారద సోదరుడు వీరిద్దరికిస్సులో తయారయ్యాడు. Sudden గా ఆగాడు. వీళ్ళమాటలువిన్నాడు. కళ్ళెర్రజేసి తన ఎడమకాలుబూటుతీసి చేత పట్టుకొని 'యూ! రాస్కెల్' అని చలపతిక్రాపు పుచ్చుకొని దవడమీదవాయించాడు. శారదొక గదిలోకి పరుగెత్తి తలుపుబిగించింది. "You fool! you want kisses? Do not do such nonsense hereafter!" అని క్రాపువదలి 'Where is that girl' అని వెనుకకు తిర్గానే వెనకనుంచి ఫలాయనమయ్యాడు చలపతి.

పులినోటినుండి తప్పించుకున్న మేకవలె బ్రతుకుజీవుడాయని గభాలున తనగదిలోకివచ్చి పడ్డాడు. 'వాటర్' అన్నాడు. మాకుపట్టరాని నవ్వొచ్చింది. నీళ్ళిచ్చి ఏమిటిరా సంగతన్నాం. కంటనీరుపెడుతూ జరిగినదంతాచెప్పేడు. ఎవరితోను చెప్పొద్దురబాబు అని బ్రతిమాలాడు.

మేమేమో బూజమ్ఫ్రెండ్సనుకొని 'పరోపకారమే పరమధర్మం' అను నార్యోక్తి ననుసరించి మీకుకూడ చెప్పేస్తిమి. మాచలపతిని ఎక్కడైనా ఎప్పుడైనా నాచూచారంటే పొరపడి లిమిట్లెస్లవ్ అని చెపితేకూడ కౌంటులెస్ కిస్సెసు అని త్వరపడి అనకండే !!!

---

# పరిశోధక మహాశయుడు.

అల్లంరాజు వెంకట్రాయుడు.

మా కామిగాడికి నేనంటే ప్రాణం. ఎంచేత అంటారేమో! మేమిద్దరమే మావూళ్ళోకి నిరుద్యోగ డిపార్టుమెంటులో ఎన్నికైన సచేతులు. అంచేత ఒకళ్ళకొకళ్ళు సహాయము చేసుకోపోతే ఎలాగ! మావాడు అన్నవస్త్రములకు ఉపాధియున్నవాడున్నూ తలిదండ్రులకు ఏకపుత్రుడున్నూ అవడంచేత చదువు పంచమతరగతితో పంచత్వం పొందింది. మావాడు నవలా ప్రపంచమంటే చెవికోసుకుంటాడు. ఎక్కడైనా క్రొత్తనవలను చూచాడంటే దాని ఆద్యంతములు చూడనిదే నిద్రపోడు అసలే తెలివైనవాడేమో యీ నవలలు చదవడంవల్ల తెలివితేటలు మరీ ఓవర్ (over) అయిపోయాయి. మనదేశంలోకి పెద్ద పరిశోధకుడు అన్నకీర్తి గడించాలని వీడి ఆశయం. అంచేత వాడికంటికి కనిపించే ప్రతీదానిని విమర్శించి దాని నిగ్గుతీస్తేగాని వదలడు.

ఒకనాడు మేమిద్దరం వాళ్ళ అరుగుమీద "హస్కాలజీ" విడేశాం. ఇంతట్లో ఒక కుక్క నాలుక చప్పరించుకొంటూ పోతోంది వీధంట. మాకామన్న పరిశీలనాదృష్టి దానిమీదకి పోనిచ్చాడు.

"ఒరే! రామం యీకుక్క చాలాఅడావిడిగా పరుగెత్తుతోంది. పరుగెత్తుతోందిగనుక దీన్నెవరో తరుముతూవుండాలి. నాలుక నాకుకొంటూవుందిగనుక" ఇది ఎవరింటోనో ఏదోతినివుండాలి. ఇది నిజమని ఒప్పుకుంటావా? లేదా? నా మాటంటేనే నీకు హేళనలే!

"ఎంతమాట! నీకు తెలివి లేకపోతే ఇంత గొప్పవిషయం కనిపెడతావురా! ఇది ఎవరింట్లో ఏమితిన్నదో ఇతరులను వాకబుచేయకుం[illegible]

527

తే నీపరిశోధనమేధాశక్తి మెచ్చదగిందేరా ”

“ ఓసీ ! యీ చచ్చుముండా విషయంటావ్రే. నాబోటి పరిశోధనాశక్తికలవాడు చెప్పవలసింది!” అంటూ మావాడు అరుగుమీదనుంచి వీధిలోనికివంగి దృష్టి సారించాడు. ఏమాలోచక కాబోలు గుభాలున అరుగుమీదనుండి వీధులోనికి ఒక్కగెంతు వేసేసరికి మేమున్న యింటిప్రక్కన అవధానులుగారు చేతులో దుడ్డుకర్ర సహితంగా ఉండజుట్టుకొని అరుగుమీదనుంచి పడ్డారు.

“ దొరికిందిరా. అవధాన్లుగారు కర్రతో అరుగుమీదనుంచి దుమికారు. కాబట్టి యీచోరీ అవధాన్లుగారింట్లో జరిగింది. ఆయనచేతిలోవున్న కర్రతో ఆయన పోడుంచేస్తూవుంటారు. ఏమంటారా ? ఆకర్ర మిక్కిలి లావుగాను, పొడవు తక్కువగాను, కర్రకు ఒక చిగురుభాగమందు నల్లనిమరకయు కలిగివుంది. యీయనకు పోడుం అంటే చాలాయిష్టం. అది నేనెరుగున్నవిషయమే ఆయన నశ్యానికి ఈకుక్క యేదో ధక్కా కలగజేయకపోతే, కర్రవూతలేనిదే నడవలేని ముసలి అవధానులు అరుగుమీదనుండి సినీమా ఏక్టరులాగ లేనిఓపిక తెచ్చుకొని ఉరుకుతాడా !

“అయితే కుక్క పోడుం తిందంటావా”

“ఓరి నీతెలివిచల్లార. కుక్క అవధానులుగారి పోడుంకు హానిచేసిందంటే అందులోకి జాగ్రత పెట్టుకొన్న నెయ్యి కానిచ్చిందన్నమాట. యీ మాత్రం గ్రహించలేని చవటవు నన్ను హేళన చేయబోతావు. నీ పరిశోధనికి తిరుగు లేదు. నీకు కావలిస్తే అవధానులుగారినే అడిగి సంగతి తెలుసుకో ”

మావాడి పరిశోధనా పరియవసానం తేల్చుకొనేకొరకు అవధానులుగారిదగ్గరకుపోయి “తమరు ఇపుడు అరుగుమీదనుండి కర్రతో దుముటకు కారణమేమి ” అని యడిగాం.

“ పెద్దకాలపువాణ్ణికదా యని వేళాకోళం చేస్తూన్నారా. ఏదో యింత నల్లమందు బిగించి అరుగుచివరకూచుంటే కునికిపాట్లువచ్చి నాకర్మం కొలదీ క్రిందపడితే అరుగుమీదనుంచి నేను దుమకడమా ! ముసలివాడిచేతిలో కర్ర ఎప్పుడూ ఉండడం మీరు చూస్తూనేవున్నారుకదా. కర్ర పుచ్చుకొని దుమికానని నాదుముటకు విశేషణములు చేరుస్తున్నారా. బాగానేవుంది’ అంటూ మామీద అష్టపదులు చదవటం ప్రారంభించేడు.

మాకామన్న మేధాశక్తి యిలా దినదినాభివృద్ధి పొందుతూవుంది.........

కామన్న కొన్నివిషయాల్లో పూర్వాచారపరాయణుడు లోభత్వంచేత. క్రాఫింగు ఉంచితే మంగలికి 0-4-0 యివ్వవలసి యుంటుంది. రోజూ కానీ కొబ్బరనూనె మింగుతుంది. కనుక ఎప్పుడూ కానీక్షవరమే చేయించుకొంటాడు. అంటే నున్నగా బుర్ర గీయించుకొని చిన్న పిల్లరుతాళంచెవంత పిలకవుంచాడు బ్రాహ్మణత్వం నిలుపుకోడానికి. యిలాటివాడి కేరక్టరు వర్ణించడమెందుకు ? అందగాడే యైనను వాడి లోభత్వం వాడికి కొంత అందవికారము తెచ్చిపెట్టిందని చెప్పకతప్పదు. యిలావుండగా మావాడిభార్య కాపురానికి వచ్చింది. యీడూజోడూ కాకిముక్కున దొండపండులాగున్నప్పటికీ పిల్ల మంచిబుద్ధిమంతురాలు అన్నపేరు చాలా స్వల్పకాలంలోనే

528

గడించింది. సౌందర్యవిషయంలో అనేకమంది అనేకవిధాలుగా వర్ణించారు. అవి చాలవు? నేను మాత్రం వాళ్లందరికంటె యెక్కువచెప్పగలనా? మొత్తానికి సౌందర్యఖనియనిచెపుతా, మాకామిగాడిపెళ్ళాం ఎంతగుణవంతురాలు, ఎంతఓరిమిగలదో, మావాడితల్లిఅంత పరికింపలాటి గుణం కలది. పట్టుకుంటేమరివదల్చుకోలేము ఏవిషయంలోనేనానరే? కామన్నతండ్రికూచుంటే లేవలేని వస్థుడు. అందుచే అతనికిజమాకర్చులు రెండునున్న కత్తులబోనులాంటి అత్తగారివద్ద కాపురం చేస్తున్న సుందరంమీద పునస్సంధానం నాటినుండీయు మనవాడు అపరాధ పరిశోధన అమల్లోబెట్టాడు. తనయింట్లో ఈగకాలంత విషయంజరుగుతే గబగబ మాయింటికొచ్చి ఆసంగతినిగురించి తనయొక్క పరిశోధనాసమర్థత వెలిబుచ్చి నాచే రెండుచివాట్లు తింటేనేగాని వాడికితృప్తి వుండేది కాదు. ఒకనాడు గుండెలు కముక్కుంటూ పరిగెట్టుకొచ్చి తనకథ విశాళాడు. నేనువిధిలేక వినవలసి వచ్చింది.

"ఒరే? మా ఆవిడనయస్సులో చిన్నదేకాని రాత్రిళ్ళు దీనినడవడికచూస్తే చాలా ఆరిందాగా వుంది. తెల్లవార్లుఅది నిద్రపోదు. నన్ను నిద్రపోనీదు. అదేంచిత్రమోకాని నాకు నిద్రపోదామన్నా రాకుండావుంది. అదిచూస్తే నవనాగరిక మనిషీ నేను సనాతనఫేషన్నుగలవాణ్ణి. దానికి నాకు పొందు ఎట్లుకుదురుతుంది? ఇలాంటిసందర్భంలో నన్ను ఇంతగాఢంగా ప్రేమించడం. నాపనంటే అడుగుఅడుగునకు ఎంతో వినయంగా మడుగులొగ్గుతూ చెయ్యడంచూస్తే నన్నుఎలాగేనాతనవల్లోవేసుకొని, నన్ను వెర్రివెధవచేసి, తన యిచ్ఛానుసారం ప్రవర్తించవచ్చునని దాని యూహ. అంతేకాకపోతే. జంతువునకున్నా మనుష్యునకున్నా అనుకూలదాంపత్యమా? నేనా మాత్రంగ్రహించలేనా, పై కారణాలవల్లయిది పక్కావ్యభిచారి యని తేలిందా లేదా?...... తెల్లమొగంవేసి గుడ్లుమిటకరిస్తావేంరా? మాట్లాడవేం. లేకపోతే ప్రపంచకంలో ఆడాళ్ళంతాయిలాగే భర్త విషయంలో వుంటారనా? నీవూహ. వాళ్ళుఅలావున్నప్పటికీ మావలెవిజ్ఞుడుగావున్నవాళ్ళుండరని వెయ్యినోళ్ళతో ఆదిశేషువుచేత కూడా అనిపించగలను. ఇంక నీకాసందేహమెందుకు.

"బాగానేవుందిరో నీపరిశోధనా చమత్కృతి అని నేను అంటూవుంటే బ్రహ్మరాక్షసిని ధిక్కరించుస్వరంతో వాళ్ళమ్మ "నాయనా! యిలా రా" అని కేకవేయుటచే మనవాడు ఒక్కపరుగునపోయాడు లోపలికి మాతృవాక్యపాలనార్థం. మరునాడుదయం మా కామన్నని కలుసుకోనుటకు నేనుపోయి వాళ్ళవీథిగుమ్మంలో అడుగుపెట్టేసరికి "మావంశంచెడపడానికి దాపరించావే ముండా" అను సింహగర్జనము చెవులలోబడింది. కళ్ళుపైకెత్తి చూసేసరికి అపరవీరభద్రావతారంలాగమావాడు సన్నని వెదురుజాక (యిది మా వాడితల్లి కోడలిని శిక్షించడంనిమిత్తం చూరిలో కడుభద్రంగావుంచినబాపతు లెండి) చేతబట్టుకొని వసారాకు అటుఇటుపచార్లుచేస్తు వసారాలోనే ఒకమూలకూర్చుని పైకిఎవ్వరికినీ వినబడకుండునట్లు విచారించుచున్న సుందరమును అటునుండివచ్చునపుడు ఒకదెబ్బ యిటునుండివెళ్లునపుడు ఒకదెబ్బ "నీదబ్బపండు దగ్ధంచేస్తా" అనుమంత్రమును ఉచ్చరిస్తూ పరవళ్ళుతొక్కుతూ బాత్తున్నాడు. వాళ్ళమ్మకూడా నోటితోటి చేత్తోటీ శక్తి వంచనలేకుండా సాయం చేస్తోంది.

నాకు వాళ్ళమ్మవారిని చూసేసరికి నోటమాటే పోయి కొయ్యబొమ్మలా నిలబడిపోయాను. అరుగుమీదకూర్చున్న ముసలాయన నావైపుచూస్తూ "ఒరే! రామం మాణిక్యంవంటిపిల్లరా. ఎన్నడూవీధిమొగమైనాచూడదురా. కాపరానికి వచ్చి మూన్నాళ్ళైనాకాలేదు. అంతసాత్వికురాలినిపట్టి కాల్చుకొని తినేస్తున్నారురా నేనేమైనా అంటే తల్లికొడుకులిద్దరూ "కరికి లఘించు సింహాంబుకరణి" అన్నట్లు నామీదబడి చంపేస్తారు. నువ్వేనాకాస్త కామిగాడికి బుద్ధిచెప్పనాయనా! వీడుపెద్ద అపరాధ పరిశోధకుడట వీడితెలివికాలా అగుక్క తిరక్కుండా అరణ్యరోదనంలో పడ్డాడాయన. వాళ్ళమ్మనోటికిజడిసి నేను ఏమియుఅనకుండా రోడ్డుచ్చుకున్నాను.

మధ్యాహ్నం మాకామన్న యథాప్రకారం వచ్చిటపావిప్పాడు నాదగ్గర "నాభార్య శుద్ధ వ్యభిచారిరా. దానికన్నీ ఆరాలుదీశానులే విను. దానినడవడికయే వ్యభిచారి యిదిఅని స్థిరపరుస్తోంది. దానిప్రియుడు ఎవడో కనిపెట్టవలసిన బాధ్యతనామీదవుందికదా! ఆపరిశోధన యీవేళతో భర్తీఅయి ది. ఈవేళ ఉదయంనేను యింకా నిద్దట్లోవున్నాననిఎంచి నన్నులేపకుండా మాఆవిడలేచిపోయింది. దొంగనిద్దురపోతున్న నేను దానివెనక్కాలే వెళ్ళివెతుక్కుంటూ పెరట్లోకి మాదొడ్డిలో కొనగాయున్న దబ్బచెట్టుక్రింద నిలబడి మా ఆవిడపచ్చనిదబ్బపండు ఒకటిచేత్తో పట్టుకొని అదేపనిగా వాసనచూస్తూవుంది. నాకప్పుడే ఆలోచనలు పరుగెడుతున్నాయి 1 నిమిషం పూర్తిగానిలబడి చూచాను. ఇంకసహించడానికి నా మనస్సు వప్పలేదు. ఒక్కసరుగున పోయి జుట్టుట్టుకొని తన్నుకొంటూ యీడ్చుకొస్తే ఆయాసంవచ్చి మా అమ్మకప్పచెప్పాను.

"ఏమిటాప్రి! ఆవిడచేసిననేరం! దబ్బకాయ వాసనచూడ్డమా!" "అంతేరా. మీబుర్రలు దానిలో ఎంత గాథయిమిడివుందో నీకేంతెలుసు? ఆ అంటే ప్రేగులెన్నియున్నవో చెప్పకపోతే పరిశోధనలోగొప్పేముంది. చెప్తావిను. నేను నిద్రపోతుంటే నన్నులేపకుండా తానులేచిపోవుట అనుమానహేతువా? కాదా! ఎక్కడో మూలగా పెరట్లోవున్న దబ్బపండు ప్రొద్దున్నేవాసన చూస్తూ నిలబడ్డానికి కారణమేమో తెలుసునా! అక్కడేవుందికిక్కు! ఆదబ్బచెట్టువున్నమూలగా మా యింటిసమీపములోవున్న యిల్లు ఒకపంతులుది. మీదుమిక్కిలి ఆపంతులు అచ్చంగా దబ్బబండులాంటి శరీరచ్ఛాయగల అందగాడు. వాడిమీద మోహంచేత ఆదబ్బపండువదలి రాలేకపోయింది. నేనువెళ్ళకపోతే అక్కడ యింకా ఎంతసేపువుండునో. యిక్కడితో దీనిప్రియుడు ఎవడోతేలిందా! అంటూ తనసమర్థత్వం వెల్లడిచేయగా నాకు వీడిపైఖరి అసహ్యమై "యింక వీడితో ఏమియు విమర్శనలాభంలేదు. వీడికి పరిశోధనాశక్తి పూర్తిగా భుర్రికెక్కింది. నేను దాన్ని ఆట్టేవిమర్శిస్తే "నీకుదానికి ఏదోతగినంత సంబంధములేకపోతే నీకింతబాధఎందుకు" అని ఆరాతీయుటేకాకుండా నామూలమున ఆవిడను యింకా ఎట్టికష్టములపెట్టి బాధించునోయని భీతిచే నోరు మెదపకుండా వూరుకున్నాను. మరొకరోజున ఆవిడ ఎర్రనిమందారపువ్వు తలలో పెట్టుకుందిట కర్మంచాలక ఆరోజునపంతులు ఎర్రపంచకట్టుకొని వీధంటపోతూంటే మాకామిగాడు చూచి గబగబలోపలికిపోయి తనబెత్తం చూరిలోంచిలాగి "లంజా! పంతులు ఎర్రపంచకట్టుకున్నాడని నువ్వు తల్లోఎర్రపువ్వులు పెట్టుకున్నావా" అని చావగొట్టాడు. యీరీతిగావుందండి మావాడిపరిశోధనాశక్తిలోని ఆధిక్యత. మావాడుయింకాతన పరిశోధనాశక్తి చాలావృద్ధిలోకితెస్తున్నాడు. తెస్తాడులెండి. క్రమంగా తమకు విశదపరచుకుంటాగా. శెలవునూరి.